TSUTF

# తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్

Recognised by the Govt. of A.P. Vide G.O. 15 Edn., Dt. 13.01.1988, Permanent Member of A.P.S.C.S.J. Staff Council Vide G.O. Ms.No. 287 GAD Dt. 09.07.1997

**(AFFILIATED TO SCHOOL TEACHERS' FEDERATION OF INDIA)**

Chennupati Bhavan,Gaganmahal Road No.7, Domalguda, Hyd.-29;Ph .No: 27677242 Fax No: 27650366. email: utftelangana2014@gmail.com

అధ్యక్షులు : ఎ.నర్సిరెడ్డి,ప్ర.ఉ. 9490300678

ప్రధానకార్యదర్శి: చావ రవి,స్కూ.అ. 9490300571

ప్రచురణార్థం

Date : 27.09.2014

# రేషనలైజేషన్ జిఓ విడుదల – TSUTF

ఉపాధ్యాయ పోస్టులు, పాఠశాలల క్రమబద్ధీకరణ నిబంధనల ఉత్తర్వులు జిఓ నం.6 శనివారం సాయంత్రం (27.09.2014) విడుదలయ్యాయి. 2013–14 యుడైస్ ఆధారంగా ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ప్రకారం పాఠశాలల విలీనం, ఉపాధ్యాయ పోస్టుల సర్దుబాటు, అదనపు ఉపాధ్యాయుల బదిలీ నిర్వహించడానికి పాఠశాల విద్యా కమీషనరు పంపిన ప్రతిపాదనల మేరకు పాఠశాల విద్య కార్యదర్శి వికాస్ రాజ్ ఈ ఉత్తర్వులు విడుదల చేశారు.

రేషనలైజేషన్ ప్రక్రియ నిర్వహణకు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టరు చైర్మన్‌గా, డిఇఓ సభ్య కార్యదర్శిగా, అదనపు సంయుక్త కలెక్టరు, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి, ఆర్‌విఎం ప్రాజెక్ట్ అధికారి సభ్యులుగా ఉంటారు. రేషనలైజేషన్ ద్వారా సర్దుబాటు చేయబడిన పోస్టులలో అదనంగా తేలిన ఉపాధ్యాయులను కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేస్తారు.

రేషనలైజేషన్ ప్రక్రియలో ఉన్న పోస్టుల సర్దుబాటు మాత్రమే చేస్తారు. కానీ ఒక్క పోస్టు కూడా కొత్తగా సృష్టించబడదు. ప్రతి సంవత్సరం ఎస్ఎస్‌సి స్పాట్ వ్యాల్యూయేషన్ ముగిసిన వెంటనే సి & డిఎస్ఇ ఆదేశముల ప్రకారం రేషనలైజేషన్ ప్రక్రియ నిర్వహించాలి. ఈ సంవత్సరం పాఠశాల విద్యా కమీషనరు ఇచ్చే మార్గదర్శకాలు షెడ్యూల్ ప్రకారం రేషనలైజేషన్ ప్రక్రియ నిర్వహించాల్సి వుంటుంది.

**ప్రాథమిక పాఠశాలో :** 19 అంతకు లోపు విద్యార్థులున్న పాఠశాలలను 1 కి.మీ.లోపు గల సమీప పాఠశాలలో విలీనం చేస్తారు. 20 నుండి 60 వరకు ఇద్దరు ఆపైన ప్రతి 30కి ఒక్కరు ఎస్‌జిటి పోస్టులు కెటాయిస్తారు. 150 దాటినప్పుడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుని పోస్టును అదనంగా కెటాయిస్తారు. గిరిజన ప్రాంతాల్లో పాఠశాలలను విలీనం చేయాల్సివస్తే సమీపంలోని ఐటిడిఏ పాఠశాలల్లో కూడా విలీనం చేస్తారు. కానీ పోస్టులను మాత్రం సంబంధిత యాజమాన్యం స్కూళ్ళనే సర్దుబాటు చేస్తారు. సమీపంలో ఐటిడిఏ పాఠశాల కూడా లేకుంటే కనీసం 15మంది విద్యార్థులున్నా ఆ పాఠశాలను కొనసాగిస్తారు.

**ప్రాథమికోన్నత పాఠశాలలు :** యుపిఎస్‌లలో 1 నుండి 5 తరగతుల వరకు ప్రాథమిక పాఠశాలల నిబంధనలే వర్తింపజేస్తారు. ప్రధానోపాధ్యాయుని పోస్టు మాత్రం కెటాయించరు. 6,7,8 తరగతులలో విద్యార్థుల సంఖ్య అధారంగా సబ్జెక్టు టీచర్ల కెటాయింపు ఈ విధంగా ఉంటుంది.

19లోపు విద్యార్థులుంటే 6,7,8 తరగతులను సమీపంలో 3 కి.మీ. దూరంలోగల యుపిఎస్‌లో విలీనం చేస్తారు. గిరిజన ప్రాంతాలలో 3 కి.మీ. లోపుగల యుపి లేదా హైస్కూల్‌లలో విలీనం చేస్తారు. 20 నుండి 100 వరకు 1 గణితం, 1 ఆర్ట్స్ ఎస్ఏలు, 2 భాషా పండితులు ఉంటారు.

101 నుండి 140 వరకు 2 గణితం, 1 ఆర్ట్స్ ఎస్ఏలు, 2 భాషా పండితులు ఉంటారు. 141 నుండి 175 వరకు 2 గణితం, 1 ఆర్ట్స్, 1 ఇంగ్లీష్, ఎస్ఏలు, 2 భాషా పండితులుంటారు. ఆ తదుపరి ప్రతి 35 మంది విద్యార్థులకు ఒక పోస్టు చొప్పున స్కూల్ అసిస్టెంట్లను ఇస్తారు. విద్యార్థుల సంఖ్య 211 ఉంటే ఒక భాషా పండితులు, 15 మించితే రెండవ భాషా పండితుని అదనంగా కెటాయిస్తారు. పాఠశాలలను, పోస్టులను తరలించే సందర్భంలో జిల్లా స్థాయి కమిటీ ప్రత్యక్షంగా పరిశీలన జరిపిన అనంతరమే అదనపు పోస్టులను కెటాయించాలి.

**ఉన్నత పాఠశాలలు :** ఉన్నత పాఠశాలల్లో 6 నుండి 10 తరగతులలో 75లోపు విద్యార్థులుంటే పాఠశాలలను మూసివేసి విద్యార్థులను సమీపంలోని పాఠశాలల్లో నమోదు చేయిస్తారు. 75 నుండి 20 వరకు ఒక్కొక్క సబ్జెక్టుకు ఒక్క ఉపాధ్యాయుని

చొప్పున 9 మందిని, ఆ తర్వాత ప్రతి 30 మందికి అదనపు ఉపాధ్యాయుని చొప్పున కెటాయిస్తారు. ఒక తరగతిలో కనీసం విద్యార్థుల సంఖ్య 40. విద్యార్థుల సంఖ్య 60 మించితే రెండవ సెక్షన్ 100 మించితే 3వ సెక్షన్‌కు, 140, 180 మించితే 4,5వ సెక్షన్‌కు అనుమతిస్తారు.

**సాధారణ నిబంధన :**

- ❖ ఒకే ఆవరణలో గల ఒకే రకమైన పాఠశాలలను విలీనం చేస్తారు.
- ❖ పిఎస్, యుపిఎస్, హెచ్‌ఎస్‌లు ఒకే ఆవరణలో ఉంటే 1-5 తరగతులు పిఎస్‌లోను, 6,7 తరగతులు హెచ్‌ఎస్‌లోనూ విలీనం చేస్తారు.
- ❖ బాలికల పాఠశాలలను ఎట్టి పరిస్థితులలోనూ కో-ఎడ్యుకేషన్ లేదా బాలుర పాఠశాలల్లో విలీనం చేయకూడదు.

సమాంతరంగా ఆంగ్ల మాధ్యమం ఉన్న పాఠశాలల్లో 75లోపు నమోదు ఉన్న యెడల ఆంగ్ల మాధ్యమం కొరకు ప్రత్యేకంగా పోస్టులు కెటాయింపులేదు. 75 నుండి 220 వరకు భాషేతర స్కూల్ అసిస్టెంట్లు 4 పోస్టులు, 221 నుండి 260 వరకు 6 పోస్టులు, 261 నుండి 340 వరకు 7, 341 నుండి 420 వరకు 8 పోస్టులు అదనంగా కెటాయించారు. భాషా పండితుల పోస్టుల కెటాయింపుకు తెలుగు, ఆంగ్ల మాధ్యమాలలోని మొత్తం విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుంటారు.

పాఠశాలల్లో మంజూరైన పోస్టులు అవసరానికి మించి అదనంగా ఉంటే ఎస్‌జిటి పోస్టులను అదే మండలంలోని అదే యాజమాన్యంలో గల పిఎస్ / యుపిఎస్‌లలో సర్దుబాటు చేయాలి. ఆ మండలంలో అవసరం లేకుంటే ప్రక్క మండలానికి తరలిస్తారు. ఎస్‌జిటిలు మినహా ఇతర పోస్టులను సమీపంలోని ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలకు తరలిస్తారు. ఏజెన్సీ (గిరిజన) ప్రాంత పోస్టులు ఏజెన్సీలోనూ మైదాన ప్రాంత పోస్టులు మైదాన ప్రాంతంలోనూ సర్దుబాటు చేయాలి.

**అదనపు ఉపాధ్యాయుల గుర్తింపు :** ఉపాధ్యాయులలో సంబంధిత క్యాడర్‌లో సీనియార్టీ ప్రకారం జూనియర్ అయిన వారిని అదనపు ఉపాధ్యాయునిగా గుర్తిస్తారు. సీనియరు ఉపాధ్యాయుడు ఆ పాఠశాలను వదలుటకు సుముఖంగా ఉంటే అతనినే అదనపు ఉపాధ్యాయునిగా గుర్తించాలి.

**ఖాళీల ప్రకటన :** ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్ పోస్టుల ఖాళీలు అన్ని మండలాల్లో సమానంగా ఉండే విధంగా చూడాలి. రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తయిన పిదప అన్ని మండలాల్లో ఖాళీలు ఒకే దామాషాలో ఉండే విధంగా చూడాలి. అసలు ఉపాధ్యాయులు, సబ్జెక్టు ఉపాధ్యాయులు లేని పాఠశాలలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి. ఎవరైనా ఉపాధ్యాయుడు 2013 మేలో జరిగిన బదిలీలలో కోరుకున్న స్థానం ప్రస్తుతం సర్‌ప్లస్‌గా తేలితే అతని బదిలీ రద్దు అవుతుంది. ప్రస్తుత పాఠశాలలోనే కొనసాగాల్సి వుంటుంది.

పై నిబంధనలకనుగుణంగా అదనపు ఉపాధ్యాఉల సంఖ్యకు సమానమైన ఖాళీలనే బదిలీలకు చూపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తారు.

ఉపాధ్యాయుల బదిలీలను సీనియార్టీ క్రమంలో నిర్వహిస్తారు. అదే సందర్భంలో 70% అంగవైకల్యంగల వికలాంగులు, వితంతువులు, విడాకులు పొందిన మహిళలు, అనారోగ్య పీడితులు, మానసిక వైకల్యం కల పిల్లల తల్లిదండ్రులు, అవివాహిత మహిళలు, అదే జిల్లాలోని ఉద్యోగులుగా గల దంపతులు అనే ప్రాధాన్యతలో బదిలీ చేస్తారు. లోగడ ఈ ప్రాధాన్యతలు వినియోగించుకున్న వారికి 8 సం॥లు నిండకపోయినా మరల ఈ ప్రాధాన్యతకు అవకాశం కల్పిస్తారు.

**పదోన్నతులు :** రేషనలైజేషన్ ప్రక్రియ ముగిసిన అనంతరం అన్ని కేటగిరిలలోని ఖాళీ పోస్టులకు పదోన్నతులు కల్పిస్తారు. పదోన్నతుల ప్రక్రియ ముగిసిన అనంతరం మిగిలిన ఖాళీలలోనే రేషనలైజేషన్ ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహించి పోస్టింగ్‌లు ఇస్తారు.

విద్యా సంవత్సరం ప్రారంభంలో నిర్వహించాల్సిన రేషనలైజేషన్ ప్రక్రియలో తీవ్రమైన జాప్యం జరిగింది. పాఠశాలలను విలీనం చేసేముందు ఆ ప్రాంతంలో పాఠశాల అవసరాన్ని, పాఠశాలల్లో విద్యార్థుల నమోదు లేకపోవటానికి గల భౌతిక కారణాలను పరిగణనలోకి తీసుకోవాలి. ఏజెన్సీ ప్రాంతంలో కనీసం 10మంది ఉన్నా పాఠశాలను కొనసాగించాలని, ఆంగ్ల మాధ్యమం పాఠశాలల్లో 75లోపు ఉంటే మీడియం తొలగించాలని నిర్ణయించటం సమంజసం కాదు, 60 వరకు ఒకటే సెక్షన్ సమజంసం కాదు. సిసిఇ నమూనా బోధనలో 50మంది విద్యార్థులు మించితే 2వ సెక్షన్ అనుమతించాలి. భాషా ఉపాధ్యాయుల కెటాయింపు సమంజసంగా లేదు. వారిపై అదనపు భారం పడుతుంది. భాషా బోధకుల కెటాయింపును పునఃపరిశీలన చేయాలని, తెలంగాణా రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటియఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అలుగుబెల్లి నర్సిరెడ్డి, చావ రవిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**(అలుగుబెల్లి నర్సిరెడ్డి)**
**అధ్యక్షులు**

**(చావ రవి)**
**ప్రధాన కార్యదర్శి**